## సీతా-రామా

మార్చి 2007 » కథలు

రచన : రవికిరణ్ తిమ్మిరెడ్డి

**సీత**

నరాలు నరాలుగా, సన్నగా, బలహీనంగా, అక్కడక్కడా వాపుల్తో భయంకరంగా, భయం-భయంగా, చిన్నప్పుడు మా ఇంట్లో వున్న ఎప్పటిదో తెలియని, మా తాతని, నాన్ననీ, నన్నూ చూసిన ఆ చెట్టు, మెలితిరిగి, ఎండిపోయి, నెర్రెలిచ్చి, బతికుందో, చచ్చిపోయిందో తెలియకుండా మోడుబారిన ఆ చెట్టులా, యెప్పటినుంచో, అనాదినుంచి గుర్తు తెలియని చితిలో కాలుతున్న, గుర్తులేని కలలో కలిగిన భయంలా, బతుకులోనే చావుని చూసి, చావునే వూపిరిగా బతుకుతున్న శవంలా, నిజంలా, నిస్తేజంగా ఈ కుర్చీలో నేను. గుండే, మనసు ఎండిపోయి, మండిపోయి, నేడంటే, రేపంటే భయంతో, నిన్న, మొన్నని దాటి, గతకాలపు లోతుల్లో, లోలోతుల్లో ఎండిన కన్నీటిచుక్కలా నేను, ఆరిన వెలుగుల రవ్వగా నేను.
రామ… రామా.

**రామ**

రామ…. రామా, మళ్ళీ పిలుస్తున్నట్టున్నాడు. వినిపించీ వినిపించనట్టూ, తప్పుచేసినవాడిలా, దొంగలా, భయం, భయంగా. మంచినీళ్ళేవైనా కావాలేవో, లేకపోతే మళ్ళా ఏ muscle cramp ఏవైనా వొచ్చిందో. మంచినీళ్ళాయితే కాసేపు ఆగగలడులే, muscle cramp ఐతే మల్లా పిలుస్తాడులే, నేనీ చాప్టర్ చదివేసిపోతా. పిలవిటవైతే పిలుస్తాడుగానీ ఎప్పుడో తప్ప ఏవీ అడగడు. రెప్పలు మాత్రం తెరుస్తాడు. అది చూపులా వుండదు, మనిషిని తడివినట్లనిపిస్తుంది. ఎప్పుడో, ఎక్కడో పోయిన వస్తువేదో చేతులకందకుండా కళ్ళకి మాత్రవే కనిపించినట్టు. చిన్నప్పుడెప్పుడో తెగిపోయి, ఎగిరిపోయిన గాలిపటం తన కళ్ళకి మళ్ళీ కనపడినట్టు.

కొంచెం ఆ కుర్చీలోంచి లేచి అటూ ఇటూ నడవొచ్చుకదా. కాసేపలా బయటకి ఏ ఫ్రెండ్స్ దగ్గరకో పోవొచ్చుకదా. బుక్స్ అంటే వొకప్పుడు ఎంతిష్టం, కనీసం ఏ లిబ్రరీకో అలాపోయిరావొచ్చుకదా. ఊహూ, ఆ కుర్చీలో వొక భాగమైపొయ్యాడా అనిపిస్తుంది. అప్పుడప్పుడూ రామా, రామా అని పిలవటం తప్ప. మూసుకున్న కనురెప్పలు తెరుచుకోవు, అప్పుడప్పుడూ విచ్చీ, విచ్చని పెదాలమధ్య మెరిసీ మెరియని చిరునవ్వు తప్ప. తపస్సులో వున్నట్టు, ఏ లోతుల్లో, ఏ ఏ జ్ఞాపకాలను వెతుక్కుంటున్నాడో, ఏ జ్ఞాపకాల్లొ ఇమిడిపోయిన ఏ అనుభవాల్లోంచి మెరిసే మెరుపో ఆ విరిసీ విరియని చిరునవ్వు. నేనేనా? నాకోసవేనా?

ఎప్పటి సంగతి. దశాబ్ధాల క్రితం. “రామ, రామ,” ఆ గొంతులోనుంచొచ్చే ఆ పిలుపు నాలో ఎంత సంతోషాన్ని నింపేది. చేస్తున్న పని అంతటితో చెల్లు. వొకచిన్న చిరునవ్వు, క్షణకాలపు స్పర్శ, తన కళ్ళలో ఎంత ప్రేమ, నా గుండెల్లో ఎంతానందం, క్షణవే, మళ్ళా తన పనిలోతను, నా పనిలో నేను. గుండెనీ, మనసునీ ముంచేసే ఆనందపు క్షణాలు. ఎంత చల్లని చిరునవ్వు, హాయిగా, ప్రేమగా, ఎంత ఆప్యాయతను పంచే నవ్వు. నా హృదయం ప్రేమ సముద్రమయ్యేది. తన గొంతులో, స్పర్శలో, నవ్వులో నేనే, నేనే, నేనే. తన పెదాలు

పలికే ఆ శబ్దం ఎంత ప్రేమని మోసుకొచ్చేది.

**సీత**

ఇప్పుడు పెద్ద నొప్పేంలేదు. మొదట్లో కొంచంవుండేది కాని. మొదట్లోకూడా అంత నొప్పేంలేదు, కాకపోతే భయం, కోపం, అసహ్యం, నా సొంత శరీరం నన్ను మోసం చేస్తున్నందుకు. అబ్బా ఈ muscle cramp ఇంకా పోలా, తనొచ్చి కొంచం మసాజ్ చేస్తే బావుండు. చాలాసార్లు నాకేదో అవసరం వుండి తనని పిలవను. తనెక్కడో ఆ మూల కూర్చుంటుంది. ఇక్కడనుంచి కనపడదు. పిలవంగానే కాకపోయినా, వొకటి రెండు నిమిషాల్లో వస్తుంది. తనని చెయ్యి పట్టూకోని వొళ్ళోకి లాక్కొనే స్వాతంత్రం నాకిప్పుడు లేదు. నా వొళ్ళో కూర్చొనే ఇష్టం తనకుందని నేననుకోను. మాట్లాడడానికి గొంతురాదు. గుండె గొంతులో కొట్టుకుంటుంది, స్పర్శ, వినికిడి, మొదలైన senses అన్నీ వొక్క చూపులోనె కలసిపోయి, నా కళ్ళ నిండా, మనసు నిండా, గుండె నిండా తన రూపం నిండిపోతుంది. కళ్ళే మాటలవుతాయ్, తనవొంటిని తడువుకునే చేతులవుతాయ్, తన మనసుని నింపుకునే నిశ్శబ్ధపు గుండెలవుతాయ్.

రెండు మూడు అవసరంలేని నా పిలుపుల తర్వాత, తను వచ్చి నా ఎదురుగా వుండే కుర్చీలో కూర్చుంటుంది. తనకి తెలుసా తనిక్కడ కూర్చుంటే నా కిష్టవని, తనని చూస్తూవుండటం నాకిష్టవని. హా.. నొప్పితగ్గిపోయింది, తను కుర్చీలోంచి లేచిన అలికిడయింది.

**రామ**

మళ్ళా ఏ అవసరం లేని పిలుపు. తనకి నేనీ మూల కూర్చుంటే ఎందుకో ఇష్టం వుండదు, అప్పుడప్పుడూ పిలుస్తానే వుంటాడు. ఇప్పుడిక్కడ తన ఎదురుగానే కూర్చున్నా కదా, ఇంక పిలవడనుకుంటా. ఎందుకో, తనకేంవస్తుంది నేనిక్కడ కూర్చుంటే? ఇద్దరి మధ్య మౌనం తప్ప మరేవుండదు. ఎప్పుడన్నా అలసిపోయిన కళ్ళకి విశ్రాంతినీయడానికి నే పుస్తకం మూస్తే, మళ్ళా అదే చూపు, అప్పుడే పుట్టిన బిడ్డని తల్లి చూసుకునే చూపు, వొళ్ళంతా తడివే చూపు, కళ్ళనిండా మనసుని నింపుకున్న చూపు. ఏవొస్తుంది నేనిక్కడ కూర్చుంటే తనకి. ఏవుంది నాలో చూడ్డానికి? ఏవుందినాలో, వయసు తెచ్చిన విస్ఫోటనం తప్ప, ఏవుందినాలో మమత చచ్చిన స్తబ్ధతతప్ప, ఏవుంది నాలో గతం మిగిల్చిన కన్నీరు తప్ప, ఏవుందినాలో నిశ్శబ్దం, నిశ్శబ్దం, నిశ్శబ్దం తప్ప, ఏవుందినాలో? కొద్దో గొప్పో ఇంకా నిన్నటి రామ లక్ష్మి గుర్తొచ్చే నా మొహానికి నే చదివే పుస్తకం అడ్డు. మరింకేం చూస్తాడు నాలో. కళా కాంతి లెక ఎండిపోయి ముడుతలు పడిన చర్మం చుట్టిన ముడుసులు తేలి వంకరపోయిన కొమ్మల్లాంటి నా చేతుల్నా? ంఅడతలు మడతలుగా, ఎన్ని మడతలో నేనే లెక్క పెట్టడం మానేసిన నా పొట్టనా? కప్ప కాళ్ళ లాగానో, మరే పక్షి కాళ్ళలాగానో నరాలు, ఎముకలు తప్ప కండలేని నా పాదాలనా? ప్రాణాన్నంతా కళ్ళలో పెట్టుకోని ఏంచూస్తాడు నాలో, పెదాలపై విరిసీ విరియని ఆ చిరునవ్వులో ఏం దాస్తాడు తనలో?

అందానికి నాకూ చాలా దూరం. వొక మాదిరిగా వుంటావనేది మా అమ్మ. కొచం షోకు చేసుకుంటే పరవాలే ఏవరేజ్ గా వుంటావనేది అక్క. ఎంత ఎత్తుకు తీసుకపోయాడో నన్ను, ఎంత అందాన్ని నాలో నింపేడో. పరవాలేదనే రామలక్ష్మని, ఏవరేజ్ రామలక్ష్మని, తన ప్రేమతో ఎంత అందంగా మలిచాడో. నా కురులు, నా కళ్ళు, నా పెదవులు, నా చేతులు, నా గుండెలు, నా పొట్టా, నా కాళ్ళు, నా పాదాలు, నా ప్రతి అవయవం అందంతో పులకరించేలా, ఎంత ప్రేమని, ఎంత ఆనందాన్నీ నింపాడో నాలో.

నా గొంతు, కళ్ళు, శరీరం, నా స్పర్శ ఏ లోతుల్లో ఏ అనుభూతుల్ని సృజించేదో, నా వొడిలో మూర్చనలు పోయే తన అనుభవం ఎంత

ఆనందాన్ని నింపేదో నా గుండెల్లో, ఎంత పరవశాన్ని పంచేదో నా శరీరంలో. ఎక్కడనుంచి, ఏ కనపడని కోణాల్నించి, ఏ పరవశాల్నించి వుద్భవించేదో అంత ప్రేమ, అనంతమైన తన ప్రేమ, తనువూ, మనసు, ఊహా, కల, మునిగి, కరిగి, లయించిపోయే వుప్పెనలా ఉవ్వెత్తునెగిసిపడే ప్రేమ, నిశ్శబ్ధంగా పారే నిండునదిలాటి ప్రేమ, అమ్మలాటి, కడుపున పుట్టిన బిడ్డలాటి, పచ్చని చెట్టులాటి ప్రేమ.

ఎన్ని రాత్రులు గడిపేవో, వొకరి శరీరాన్ని వొకరు పఠిస్తూ, మరలా, మరలా ఆ శిఖరానందాన్ని చేరుతూ. శృంగారానికి పరాకాష్ట ఐన ఆ అమరానందాన్ని చేరుతూ. మనిషికీ, మనసుకీ ఆవలితీరమైన ఆ అనుభూతిని, నిర్వాణంలా, ఒకే సమయంలో నిశ్చలవూ, అనిశ్చలవూ ఐనటువంటి ఆ స్థితిని చేరుతూ, ఎన్ని రాత్రులు గడిపేవో. ఎన్ని గంటలు దొర్లిపోయాయో ఇద్దరిమధ్యా నిండిపోయిన నిశ్శబ్ధంలోకి, కళ్ళూ, పెదవులూ, తడువుకునే చేతులూ, మెత్తని గుండెల్లో వొదిగిపోయే ముఖాలు, చల్లని వొడిలో దాగిపోయే సుఖాలు. ఏవి మాట్లాడేవో మా కళ్ళు మౌనంగా, పెనవేసుకున్న చేతి వ్రేళ్ళనుంచి ఏ ఏ భాషలు ప్రవహించేవో, కలసిన అధరాలు ఏ కవితల్ని సృజించేవో, పలుకన్నది రాని మా గొంతుల్లో ఎన్నెన్ని సంతోషాలు నిండేవో. ఇద్దరి మనుషుల్లో మనసొక్కటే వుండేది, మమతొక్కటే నిండేది.

ఎందుకీరోజు మనసు గతంలోకి పరుగెత్తుతుంది. ఎంతకాలం క్రితం సంగతులివి. దశాబ్ధాల క్రితం గుర్తులివి. ఈ క్షణం జరిగినట్టూగా ఎందుకిలా? నా పెదవులపైన తన పెదవుల వెచ్చదనం నాకింకా తెలుస్తూనేవుంది, నా జడలో తను చూసిన మల్లెల వాసన నా మనసులోకి వీస్తూనే వుంది, ఇంకా నా గుండెల్లో తన ప్రేమ ఉప్పెన పొంగుతూనేవుంది. కానీ ఇది వొక జ్ఞాపకవే, అనగా అనగా చందమామ కథల్లోలా ఎప్పటిదీ జ్ఞాపకం?

తనెదుటినించి లేచిపోతే కొంత ఉధృతం తగ్గుతుందేవొ, కానీ నాకు తెలుసు వొకసారి మొదలైన ఈ ఉత్పాథం చల్లబడడాని చాలా కాలవే పడ్తుంది. Let me go to my corner chair…, that is where I may read a little…, that is where I may stop reliving these memories again and again.

**సీత**

నా ఎదురుగావున్న ఈ కుర్చీనొకసారి చెక్ చెయ్యాలి తను ఏ గుడికో వెళ్ళినప్పుడు. మెత్తలు పాతపడిపోయి కూర్చోడానికి సరిగాలేవేవో. తను మళ్ళా నాక్కనిపించని ఆ మూలకెళ్ళిపోయింది. ఈ కుర్చీ సంగతి మాత్రం తప్పకుండా చూడాలి. కానీ తన సమస్య కుర్చీనా, నేనా? ఈ నాలుగడుగుల సాన్నిహిత్యం, నా చూపు, నా రూపు తనకి నచ్చవేవో, లేకపోతే నే పిలిచే ఆ నాలుగక్షరాల పిలుపు మళ్ళా మళ్ళా వినాలనేవో.

“రామా,” ఆ పిలుపు నా పెదవులపైనుంచి కాదు వచ్చేది. ఆ పిలుపు నా మనసులోంచి గుండెల్లోకి పాకి, నాలో ప్రతి కణాన్నీ స్పృశించి, పులకరింపచేసే అనుభూతిలా, నాకు తెలియని నా అంతరాంతరాల్లోంచి వచ్చేది. తనంటే నాకెంతిష్టం. తననొదిలి ప్రొద్దునపూట ఆఫీస్ కి పోవటం యెంత కష్టంగా వుండేదో, తననుంచి నన్ను నేను చీల్చుకుని పోయినట్టుండేది. సాయంత్రం సమస్య మరింత జఠిలంగా వుండేది, ఆ న్యూయార్క్ ట్రాఫిక్‌లో చిక్కుకపోయిన ప్రతి నిముషం దోసిట్లో అమృతం బొట్టూ, బొట్టూగా చేజారిపోయినట్టుండేది.

మెత్తటి, చల్లని కాటన్ చీర, ఎర్రెర్రని కుంకుమబొట్టు, సాయంత్రపు న్యూయార్క్ రొమ్చులోంచి, మెత్తటి తన కౌగిలిలోకి, చల్లటి తన ప్రేమలోకి. అబ్బా మళ్ళా ఈ చేయెందుకో నొప్పిగావుంది, ఇది క్రేంప్ కాదు, కానీ సన్నని ఏదో అనీజినెస్. ఆ న్యూయార్క్ సాయంత్రాలు, మేవిద్దరం ఆ గుమ్మం దగ్గర, ఆ క్షణంలో ఇద్దరంలా వుండేవాళ్ళం కాదు, వొకటై కలసిపోయేవాళ్ళం. సన్నని షాంపూవాసనతో కలిసిన మైసూర్ శాండల్ సబ్బు వాసనలో కలగలిసిన వెచ్చని సన్నని చవట వాసన, మెత్తని కాటన్ శారీ, వీటన్నిటి మధ్యా మెరిసే కళ్ళు, ఎగసే గుండెలు. నా చేతుల్లో వొదిగిపోయిన నా చిన్నిపాపలా. మనసెగిరి పడుతుంది, నా చేతుల్లో నేనే నమ్మలేని వొక మహా అద్భుతం ఉదయిస్తుంది. నా కడుపున పుట్టిననా కూతుర్ని నే నెత్తుకున్నట్టు, బేబీ powder, అప్పుడే పట్టిన విటమిన్ డ్రాప్స్, తలకంటుకుని మిగిలిపోయిన సాంబ్రాణి పొగ వాసన, బుజ్జికడుపులో నిండిన పాలలో వెనక్కొచ్చిన వొకటి రెండు చుక్కలు, చిన్ని, చిన్ని చిరునవ్వు, తళతళ మెరిసే కళ్ళూ, పువ్వుల్లాంటి పాదాలు, కొంచం చెదిరిన కుంకుమతో అమ్మలా కరుణ కురిసే ఆ కళ్ళూ, కొంగుతో నా మొహం తుడిచినపుడు మెత్తని అమ్మ చీర కొంగులా ఆ కాటన్ చీర ఇవన్నీ కలిసి సృష్టించే వొక మహాద్భుత అనుభవం, ఆ సాయంత్రం తనవొడిలో ఆ నిముషం. నా రక్తం పంచుకుని పుట్టిన నా బిడ్డా, నాకు రక్తం పంచిచ్చిన మా అమ్మ, నా బతుకులో భాగమైన నా రామలక్ష్మి, ఆ సాయంత్రం, ఆ క్షణంలో వీళ్ళందరి ప్రేమ నాకు తన వొడిలో దొరికేది. I think when you traverse to the higher layers in love…, the differences that exist down below may disappear. Love for your wife…, kids…, parents…, family…, friends…, relatives…, and humanity becomes one and the same. The consciousness of love melts and disappears into that sublime divinity of love.

**రామ**

ఏమైంది, ఆప్రేమంతా ఏ లోకాలకేళ్ళిపోయింది? ఏ కనిపించని గాలిలో కలిసిపోయింది? ఏ బతుకు పరుగుల్లో, ఏ డాలర్ నోట్ల జిలుగుల్లో జారిపోయింది? ఈహైదరాబాద్ మహానగరం మాప్రేమని మింగేసిందా? లేకపోతే న్యూయార్క్ నగరవే ముచ్చటపడి వుంచేసుకుందా? నాకు తెలియదు, నిజంగా తెలీదా, కారణాల్ని తర్కించటం ఇష్టం లేదా? వొక్కొక్కసారి అనిపిస్తుంది సీత ని నలభైలు మార్చేసేయని, he suddenly transformed into an egotistic chaser of materiel and fame. లేకపోతే హైదరాబాద్ నగరం నన్నే మార్చేసిందో. ఎంతకాలం తర్వాత మళ్ళీ ఈ నగరంలో, మా ఇద్దరికీ ఇష్టమైన, అత్యంతిష్టమైన, కలలుగన్న ఈ తెలుగు నగర జీవితం. వొక్కసారిగా వాస్తవాన్నించి కలలోకి దూకినట్టు. మా మితిమీరిన ఉత్సాహంలో, ఏదైతే న్యూయార్క్ లో మాప్రేమకి, మా సంతోషాలకి మూలవై నిలిచిందో, దాన్నే, ఆ సాన్నిహిత్యాన్నే హైఎదరాబాద్‌లో కోల్పోయాం. న్యూయార్క్ లో we were a team. It was us against that big apple. We struggled…, we fought our fights together…, we were but two people pitted against all powerful city like NY. Friends were formal…, parties were nothing but to show the materiel wealth to each other…, festivals were so routine. So we both were oasis to each other to relax and recuperate. హైదరాబద్ లో గాడి తప్పిన సమీకరణం. ఇక్కడ స్నేహితులు, స్నేహితులే, మొహవాటాలు కాదు. ఇక్కడ మా పోరాటాలు మాకే పరిమితం కాదు, మతోపాటూ నిలిచే హితులూ, సన్నిహితులూ. ఇక్కడ తను సాయంత్రాలు నాకోసం పరుగెత్తాల్సిన అవసరం లేదు, నేను తనకోసం ఎదురుచూసే తీరిక లేదు. తన దగ్గరో ఇంటి తాళాం ఉండేది.

చల్లని సాయంత్రాలు, వెచ్చని కౌగిళ్ళు, తనివితీరని ముద్దులు, పసిపాపలాంటి నవ్వులు, మనసులు, మమతలూ, స్పర్శలో అగ్ని జ్వలించే తపనలూ, కళ్ళలో మనసు ప్రతిఫలించే మమతలు, అనంతంగా చుట్టుముట్టే కోరికలూ, ఆనందంతో ఎగిసిపడే గుండెలూ,

నెమ్మది, నెమ్మదిగా మా చేతుల్లోంచి జారిపోయాయ్. ఎప్పుడో వొకసారి కౌగిల్లోకి చేరినా, అది శారీరకవసరవే. మనసులో పరచుకుంటున్న శూన్యం, జారిపోయే ప్రేమ స్థానం లో నిండుకుంటున్న శూన్యం. ఏమైంది నాకీరోజు. ఎంతకాలమైంది, నా బుగ్గలపైన ఈ వెచ్చని కన్నీరు కారి, ఎమైంది నాకీరోజు. నాకు, నాకు ఏడవాలని లేదు, దేవుడా నాకేడవాలని లేదు.

**సీత**

న్యూయార్క్ లో మాకెప్పుడూ సమయం ఉండేది, తను జాబ్ చెయ్యటం మొదలైనతర్వాత కూడా. ఎప్పుడైనా వర్క్ లోడ్ పెరిగినప్పుడు తగ్గిన సమయాన్ని compensate చేస్తూ, గడిపే ఆ కొద్ది సమయాన్ని హిమలయాల ఎత్తుకు తీసుకపోయేది మా ప్రేమ, ప్రతి నిముషం వొక స్వర్గ ఖండమై, శరీరాన్నీ, మనసునీ అలౌకికానందంలో తరింపచేసేది మాప్రేమ.

వొచ్చే జన్మంటూ వుంటే నేను తన హృదయాన్నై పుట్టాలని కోరుకునే వాడిని. తన మనసులో, శరీరంలో భాగమైపోడానికి. నిజవే గుండె రక్తాన్ని పంప్ చెయ్యడం తప్ప మరేదైనా చేస్తుందనుకోవడం నిజంగ పిచ్చితనవే. మెదడు ఇంకా మనసుకి కొంచం దగ్గరేవో. కానీ మెదడు కూడా, వొక జీవకణ సమూహవే. వొక భౌతికమైన అస్థిత్వం కలదే, మనసులా చేతికి దొరకంది కాదు, కళ్ళకి కనపడనిది కాదు, ఊహలో మాత్రవే వుండేది కాదు. Brain may be the engine behind it…, but mind is conscious of itself.

Mind is the home of love. The natural…, biological mechanisms…, like procreation impulses they come from those hard wired memory that we call double helix…, the DNA. Love is not just an impulse of procreation. Love is not just two naked bodies rolling together and producing babies. It is that, and also much more. Of course…, there is happiness in that basic instinct of procreation too. There should be…, because that is what drives biological life. So nature bribes us for that act of procreation with that intense happiness that we call orgasm. But mind with all its infinite powers of creation…, it took that biological instinct of procreation and turned it into an emotional volcano of love. Love for the person that you procreate with and what is the result…, an immense…, infinite amalgamation of those biological orgasms. If a biological orgasm is a blast furnace in a steel mill…, then the emotional orgasm that you experience with a person that you love is the Vesuvius volcano in continuous explosion.

నాకు పిచ్చి పట్టడం లేదు కదా. ఇప్పుడెందుకీ ఆలోచనలు. ఆ అగ్ని పర్వతం చల్లారి సంవత్సరాలు గడిచినాయ్. కలగా మాత్రవే మిగిలిన గతంలో దేనికోసవీ దేవులాట, కాడు రమ్మని పిలిచే ఈ వయసులోప్రేమకోసం ఈ పరుగులాట.

బాగా వెతుక్కో సీతా, జ్ఞాపకాలు అంతవయ్యే సరిహద్దులో, వెయ్యి కళ్ళతో వెతుక్కో. వెల్లికిల్లపడి వెయ్యి కాళ్ళతో కొట్టుకునే పురుగు కనిపిస్తుందేవో. ప్రేమని ఆశ, స్వార్థం, మూర్ఖత్వం జయించిన నిముషం లో మనిషికీ పురుగు కీ మధ్య అంతరం కరిగిపోయిన నిముషంలో నువ్వింకా సీతగానే వున్నావో కాఫ్కా పురుగ్గా మారిపోయావో.

**రామ**

ఈ నవల చదివిన ప్రతిసారీ, నా మనసు "అన్నా" ని ప్రాధేయపడుతుంది, చనిపోవొద్దని, ప్రేమని చంపెయ్యొద్దని. అన్నా కూడా వొక ఊహే కదా, ఎప్పుడో వంద సంవత్సరాల క్రితం టాలస్టాయ్ మనసులో ప్రాణం పోసుకున్న కలే కద. కానీ ఈ రోజు నాకనుపిస్తుంది,

అన్నా నా నేను ప్రాదేయపడుతున్నాను, లేక నన్ను నెనే ప్రాధేయపడుతున్నానా? So much of love between Anna…, and Vronsky…, how could she punish him with her death. How could she do that knowing that it will ruin him physically and emotionally. మన మనసుల్లో అంత శక్తి వుందా? మనం ప్రేమించే మనిషిని, హింసించి, శిక్షించగలిగే శక్తి. ఇంత ప్రేమని దాచుకోగలగే మన మనసులో, ఇంత క్రూరత్వం కూడా దాగుందా? నా సీతని శిక్షించేంత కోపం, కసి, క్రూరత్వం, నాలో వున్నాయా? నే వేసిన శిక్ష వేరెవరికి తెలీకపోవచ్చు, నాకు తేలీదా. తన మనసుకి తేలీదా? నా కోపం, నా కసి, నా అరుపులు, నా నిర్లిప్తత. నా నిర్లిప్తత, తన పట్ల, తన ప్రేమ పట్ల, నిర్లిప్తత, నిర్లక్షం తననెంత బాధపెట్టేయో, నన్నెంత బాధ పెట్టేయో. అర్థం పర్థం లేని తగవులు మామద్య ఎంతదూరాన్ని పెంచాయో. ఇద్దరం సంఘంలోపైకెదిగేం, కానీ వొకరి మనసులో వొకరం పాతాళానికి జారిపొయ్యాం. ఈ మెటీరియల్ rat చేజ్ లో ఐతే విజయం సాధించాంగానీ, ఆ విజయంలో జారిపోయిన జీవితాన్ని గమనించలేకపోయాం.

ఈ ఏడుపిరోజు ఆగదా? ఎంత బలవైన కోట కట్టేన్నేను నా మనసు చుట్టూ. ఎవరిచ్చారీ జ్ఞాపకాలకి ఈ శక్తి? ఏ శక్తినావహించాయోగానీ ఈ రోజిలా నా గుండె గోడల్ని బద్దలు చేసివుప్పొగుతున్నాయెందుకు, నా కళ్ళలో ఇలా చిప్పిల్లుతున్నాయెందుకు? బతుకు ఆఖరి పాదంలో నిల్చున్న నేనీ గతం ఉప్పెనని తట్టూకోగలనా. అయ్యో, దేవుడా, చావుకుముందు యెందుకిచ్చావయ్యా నా మనసు నాకు, ఎప్పుడో పారేసుకున్న నాప్రేమ నాకు, దేవుడా, సీతా! నా ఇంటికి వొక్కో కొత్త అంతస్తు లేస్తున్నపుడు, నా వృత్తిలో వొక్కో మెట్టూ ఎక్కడనికి, నా బంగారు సాయంత్రాలని వదిలెసుకున్నపుడు, సంఘంలో నా పరిధిని పెంచుకునే ఆత్రుతలో పడగ్గదిని స్మశానంగా మార్చినపుడు, శృంగారాన్ని రెండు నిమిషాలకి కుదించినపుడు, బయట విజయాల్లో అలుపు ఇంట్లో కోపంగా, విసుగ్గా, వాదనగా మారినపుడు, నా జీవితం, నా కిష్టవైన నా జీవితం, బంగారు కలలాటి నా జీవితం నన్నొదిలిపోతున్నపుడూ ఇచ్చుండకూడదా. నా మనసును, నా ఇష్టాన్ని, నాప్రేమని, నా బతుకుని అప్పుడిచ్చుండకూడదా. దేవుడా, సీతా అప్పుడిచ్చుండకూడదా, నాకీ కన్నీళ్ళు అప్పుడొచ్చుండకూడదా, ఈ జ్ఞాపకాల వంతెన్ని అప్పుడు కట్టుండకూడదా.

దేవుడా, ఎందుకు న్యూయార్క్ నుంచి వచ్చేశాం? అంతపెద్ద నగరంలో, ఆ చిన్న గూటిలో మేవు నిర్మించుకున్న ఆ స్వర్గాన్ని మా చేతుల్తో మేవే ఎందుకు నాశనం చేసేశాం?

**సీత**

మొదట్లో దీనికంతా కారణం హైదరాబాద్ అనుకున్నాను. న్యూయార్క్ నుంచి రావడంలో ఎంతో పొరపాటు చేసేననుకున్నాను. కానీ ఇప్పుడననిపిస్తుంది ఇది న్యూయార్క్ నుంచిహైదరాబాద్ రావడం కాదు. న్యూయార్క్ నుంచి డల్లాస్ పోయున్నా, హైదరాబాద్ నుంచి నెల్లూర్ మూవయున్నా, నెల్లూర్ నుంచి రాజమండ్రీ మారున్నా, లేక న్యూయర్క్ లోనే ఉండున్నా బహుశా ఇలాగే జరిగుండేదేవో. ఇదొక మానసిక స్థితి. నన్ను నేను ఋజువు చేసుకోవలనే వొక అర్థం లేని బలవైన ఆసక్తి. చుట్టూ ఉన్న సంఘంలో నేను అంటూ నా ప్రత్యేకతను చాటించుకునే బలవైన అనురక్తి. దానికోసం సేకరించవలసిన వస్తు సముదాయం, దానికోసం నిర్మించవలసిన సోషియల్ స్టేటస్, నా వృత్తిలో నేనెక్కగోరే ఆ ఎత్తైన మెట్లు. ఎస్, సీత ఈజ్ గ్రేట్, కేపబుల్ గై అని నలుగురూ అనుకోవలనే బయటకు చెప్పుకోని ఆరాటం, వీటన్నిటి కోసం సాగే పరుగులో, ఈ అర్థంలేని విలువల కోసం జరిగే పోరాటంలో, ఏవైతే బతుకును డిఫైన్ చేస్తాయో ఆ basic but simple emotions ని ఆరడుగులలోతు గొయ్యిలో కప్పేసా న్నేను. రామ లక్ష్మి వుంది మనసులో వొక

మూల, ఆ ప్రక్కనే ఇరుక్కుని రామలక్ష్మి మీద ప్రేమ కూడా. కానీ నా మనసులో, ఆత్మలో వెలిగిన రామలక్ష్మి తరిగిన తర్వాత, నేను కూడా కాఫ్కా పురుగులా transmutate అయ్యానేవో. ఎక్కడనుంచొచ్చిందో ఈ విషప్పురుగు, I do not know where did it come from…, but suddenly it grabbed me by my mind and pulled me…, all of me into it. The bug that is called professional advancement. The bug that is called proving oneself to the world. The bug that wants to listen to the words “he did it.” I completely transformed into that bug. Once the metamorphosis was complete I crawled into the cocoon that I built with so called self improvement…, properties…, stocks…, career advancement and all that wonderfully shallow values.

నా extended పని గంటలు రామలక్షిని బాధపెట్టేయనుకోను. కానీ నేనిప్పుడు సీత ని కాను, పురుగుని, వెల్లికిల్ల పడి తిరిగి లేవలేని అసహ్యావైన పురుగుని. మొదట్లో ఆఫీస్ పని ఇంటికి రావడం మొదలయ్యింది, తర్వత ఆఫీస్ కి ఇంటికి మధ్య గీత చెదిరిపోయింది. ఇంట్లో ఉన్న ఆ నాలుగ్గంటలూ, రేపు, వొచ్చే వారం, వొచ్చే నెల నే చెయ్యల్సి పని గురించో, నా ఇన్వెస్టిమెంట్స్ ని ఎక్కడనుంచి ఎక్కడకి మర్చటవో, ఏ స్తలాలను అమ్మి ఏ స్తలాలు కొనటవో ఇదే ద్యాస. నా బంగారు తల్లి, నా పాప, నా ప్రాణం నా రామలక్షి ఎప్పుడు నా మనసు నించి జారిపోయిందో, నా చుట్టూ నే కట్టూకున్న ఈ సాలెగూటిలో నన్ను నేనే ఖైదీ చేసుకున్నాన్నేను. ఎప్పుడన్నా మెరుపులాగా వొక చక్కని సాయంత్రం గుర్తుకొచ్చేది, మెరిసే రెండు కళ్ళు గుర్తుకొచ్చేవి, స్వర్గంలాంటి తన పెదాల వెచ్చదనం, అన్ని బాధల్నీ మరచిపోగలిగే తన వొడి మెత్తదనం మనసుకొచ్చేవి. మెరుపులాగే క్షణకాలవే, సాలెగూట్లో చిక్కుకున్న పురుగుని నేను. నేను సీతని కాదు, Manager సీతని…, stock speculator సీతని…, Realtor సీతని…, బతుకుపోయిన వొంటరి సీతని.

కొందరు పుట్టటవే పురుగులా పుట్టకపోయినా, పెరగటం పురుగులానే పెరుగుతారు. తమ చుట్టూ దట్టవైన గూటినే కాదు, మనసుని కూడా గూటితోనే అల్లుతారు పొరపాటునకూడా మరే ఆలోచన, మరే కలా, మరే ఊహా మనసులో మొలెకెత్తకుండా. డబ్బు తప్ప మరేవి పూయని చెట్లనే నాటుతారు, డబ్బు తప్ప మరేవీ ఊరని ఊబిలోనే వుంటారు. సుబ్బారావ్ గాడు, వీడు పుట్టటవే పురుగ్గా పుట్టేడని నా అనుమానం. వాడి పేరు సుబ్బారావ్ అయినా, అందరికీ వాడు పొడక్షరాలతో ఎస్సార్ (S.R. = yes sir) అనే చెప్పుకుంటాడు. వొకసారి న్యూయార్క్ లో వాడింటికి పిలుచుకపొయ్యాడు. నేరుగా బెడ్రూంలో కి లాక్కుపొయ్యాడు. వాడిల్లులాగే, బెడ్రూం కూడా గాడీగా కాకుండా అందంగా వుంది. ప్రపంచంలో వున్న గాడీనెస్ నంతా వాడు తన మనసుకే ప్రత్యేకంగా రిజర్వ్ చేసుకున్నాడులావుంది. వొక bag నా చేతుల్లోపెట్టి దాంట్లో యేవుందో చూడమన్నాడు. వొపెన్ చేసి చూస్తే, దాన్నిండా కొత్తవే ఐనా నలిగిన డాలర్ నోట్లు. He asked me to hold that money…, to feel the power…, and love of the money. Then he told me that last night he had the most powerful…, most high like Himalayas experience. He said he and his wife spread the money on the bed…, and had sex. He said he never felt so high…, so powerful…, so happy…. Two hot soft bodies covered with sweat and craving rolling over that money. Paper money stuck to their naked sweaty bodies…, the sound of crumpling notes under them between them…, he said…, he has seen the haven and entered it.

సుబ్బారావ్ సుఖంగానే వున్నాడు న్యూయార్క్ లో, వాడి నిర్వచనంలో. వొకే వొక సమస్య, వాడి పెళ్ళాన్ని చూసినప్పుడల్లా నాకు డాలర్ నోట్లంటుకున్న ఆవిడ దిశమొలే మనసుకొస్తుంది, కొంచెం కడుపులో కెలుకుతుంది. కానీ ఏవయ్యన్నేనిపుడు, ఏస్సార్లా డబ్బు ముందు మాస్టర్బేట్ చేసుకునేంత పరవశం కలగకపోయినా, చక్కని పులకరింత కలిగే పురుగ్గా, చిన్న ఏస్సార్ లా మారిపోయాను.

నే నసహ్యించుకునే ఆలోచనల్ని నాకుగానేనే ఆవాహనచేసేను. నా బతుకులోకి పెద్దమ్మను నేనే చెయ్యిపట్టి తీసుకొచ్చాను. నా ఉరికి నేనే తాడు పేనుకున్నాను.

**రామ**

నేను చదువుకున్నదాన్నే, కొద్దో గొప్పో తెలివైనదాన్నే. ఎందుకర్థం కాలేదు నాకు, ఇంత చిన్న విషయం, ఇంత సరళమైన నిజం. ప్రేమని కూడా మిగిలిన విలువైన వస్తువుల్లాగానే కాపాడుకోవాలని. కాపాడుకోవటం అంటే కర్రల్తో, కత్తుల్తో కాపలా కాయడం కాదు. Love has to be expressed to protect it. Love can only blossom and flourish when it is expressed. మాటల్లో, చేతల్లో, ఆలోచనల్లో, ఊహల్లో, వుత్తరాల్లో, కలల్లో, కళ్ళలో, కౌగిలింతల్లో, పడక గదుల్లో వ్యక్త పరచని ప్రేమ చచ్చిపోతుంది. It may not die…, but it definitely loses it’s intensity and love between wife and husband that loses it’s intensity creates a void…, a vacuum that will be filled by other emotions like anger. ఎక్కడనుంచొచ్చేదో నాకు కోపం, హద్దులులేని, అవధులుదాటిన కోపం, కొన్ని సార్లు నాకే సిగ్గేసేంత కోపం, నాకే అర్థం కాని కోపం! నాకే ఆశ్చర్యవేసేది, ఎక్కడ దాగుండేదీ కోపం న్యూయార్క్ లో అని. ఇప్పుడర్థమవుతుంది.

**సీత**

బయట నుండి మాదెప్పుడూ ముచ్చటైన సంసారవే. మా ఇద్దరి కష్టం మా మనసుల్లోకి, బతుకుల్లోకి కన్నీళ్ళని తెచ్చిందేవో గానీ, మా ఇంట్లోకి మాత్రం లక్ష్మినే తెచ్చింది, బయట మాకు మంచి పేరునే తెచ్చింది. రామలక్ష్మి కి సీతరావుడికి మధ్య ఎన్ని కాంతి సంవత్సరాలదూరం పెరిగిందో ఎవరికితెలుసు? మా మనసులకి తప్ప. ఈరోజు ఈ సాధించినవాటికి మేం పణంగాపెట్టిన మా ఇద్దరి బతుకులకి తప్ప. బతుకులో మూడో వంతు భాగాన్ని, రెండు దశాబ్ధాల్ని ఏ సుఖం కోసం ధారపోశాం? మాకిష్టమైన, మమ్మల్నిద్దరినీ వొకటిగా చేసి, మా మనసంతా మాటల్లో చెప్పలేని ఆనందంతో నింపిన మాప్రేమని, ఆ బతుకంటే మా ఇష్టాన్ని, అత్యంత సహజంగా మాలో నిండిన మా ఆనందాన్ని, ఏ జిలుగుల కోసం, ఏ వెలుగుల కోసం, ఏ ఇటుకల కోసం, ఏ గుప్పెడు నేల కోసం, ఏ మోటరు కార్ల కోసం, ఏ పదవుల కోసం, ఏ చప్పట్ల కోసం, ఎవరి కోసం ధారపోశాం? ఎవరి కోసం విసరివేశాం? మా కోసవే ఐతే ఎందుకు మా బతుకుల్లో, మనసుల్లో ఇంత బాధ. ఎందుకీ వయసులో, ఈ ఆఖరి రోజుల్లో ఎందుకు ఎందుకీ బాధా?

వొక్కసారి, వొకే వొక్క సారి, మళ్ళా నేనొక రెండు దశాబ్ధాలు వెనక్కి పోగలిగితే, మిగిలిన ఈ కొద్ది రోజుల్లో అప్పటి సీతని మళ్ళా నా మనసులో నింపుకోగలిగితే, వొక్కసారి నా పాపని మళ్ళా నే పొందగలిగితే! అంతదృష్టవుందా నాకు? తనని పలకరించి, తన తిరస్కారాన్ని భరించగలిగే శక్తి నా కిప్పుడులేదు. వొక్కసారి, మళ్ళా తన ప్రేమను పొందగలిగితే. మనసులో ఇలా కుళ్ళి, కుళ్ళి చచ్చే బదులు, తనతో నా మనసు విప్పగలిగితే. నిజవే మేం కలిసే వున్నాం, కానీ మానసికంగా ఎంత దూరవుంది మా మధ్య, ఎన్ని దశాబ్దాల దూరం. ఈ వయసులో మళ్ళా నేను ప్రేమకోసం పాకులాడటం ఏవిటి. తను కాదంటుందేవో అని భయపడటం ఏవిటి. సీతా, సీతా వయసుతో పనేవిటి ప్రేమకి. ఐతే ఇంత వయసులో ఎందుకు ఇంకా గతంలోనే బ్రతుకుతున్నావ్. అప్పటి జ్ఞాపకాల్లోనే ముడుచుకు పోతున్నావ్. జరిగిన తప్పుల్ని మనసులో వొప్పుకోవడం కాదోయ్, మనిషిముందు కూడా వొప్పుకుంటే రామ లక్ష్మి మళ్ళా నీకు దక్కుతుందేవో, కనీసం నీ మనసు కొంచం కుదుట పడుతుందేవో.

**రామ**

జీవితపు ఆఖరిపాదంలో, ఇప్పుడిక్కడ కూర్చొని వెనక్కి తిరిగి చూస్తుంటే, ఎందుకు నే సాధించిన విజయాలేవీ నాకు సుఖాన్నివ్వడం

లేదు? నే నెక్కిన నిచ్చెన మెట్లేవీ నాకు గర్వంగా లేవు? నా పిల్లలకి నాన తప్ప నాకు మరింకేవీకాడనుకున్న సీతనే కనిపిస్తున్నాడు? ఏప్పుడో, ఏ కాలంలోనో, ఏ లోకంలోనో కలలా కరిగిపోయిన ఆ కొద్దిరోజుల, వొక్క బెడ్రూం కొద్ది బ్రతుకుల పాత జ్ఞాపకాలే మనసుకొస్తున్నాయ్? ఎందుకని, ఎందుకని ఇంత జీవితంలో, నేను కష్ట పడినవి, నేను గర్వ పడినవీ, గొప్పవనుకున్నవి అన్నీ జారీపోయి, మరుగున పడిపోయి, ఎప్పుడో పాతళం లోకి త్రొక్కేసిన ఆ నాలుగు నిముషాలే, ఆ నాలుగు నవ్వులే, ఆ నాలుగు సుఖాలే మళ్ళా, మళ్ళా నా మనసులో చర్వితచరణం అవుతున్నాయ్? ఆ క్షణాలకోసం, ఆ మనిషి కోసం, ఆ ప్రేమకోసం ఎందుకు నా కళ్ళూ ఇంతలా కన్నీళ్ళు కార్చుతున్నాయ్? దేవుడా, దేవుడా ఇక నా మనసిలా కాగిపోవలసిందేనా? నా కన్నీళ్ళలో నేను మునిగిపోవల్సిందేనా?

ఎందుకు నేనీ కన్నీళ్ళలో మునిగిపోవాలి. ఎందుకు నా మనసులో నేనే బంధీ కావాలి. వొక్క సారి నేను మళ్ళా ఆ అందమైన రామలక్ష్మిని కాలేనా, వొక్కసారి మళ్ళా నేనా ఆనందాన్ని, నా ఆనందాన్ని, నా సీతని నా చేతుల్లో పొదువుకోలేనా. వొక్క సారి నేను నా ఈ వొక్క కోరికని, నా మనసులోకి, గుండెల్లోకి, కళ్ళలోకి, నా ఆత్మలోకి ఆవాహనం చేసుకోలేనా. నా సీతని నేను పొందలేనా?

What do you know…. a busted dream may have lots of power
A fallen leaf can still live in her dreams
What do you know… a total rat may have a heart of a butterfly
Even a frog can evolve into a southern belle
What do you know… a rainbow in its heart is white
Even a crushed hope can blossom into a beautiful kite
What do you know… of human heart that evolved into a mind
Even a dead memory can blossom into a life…, what do you know ?